క్లుప్తంగా

ఉపాధిహామీ పనుల పరిశీలన



తాడూరు: ఉపాధిహామీ పథకంలో భాగంగా ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పనులు నర్సరీల ఏర్పాట్లను బుధవారం ఏపీఓ చంద్ర సిద్దార్థ పరిశీలించారు. మండలంలోని మేడిపూర్ గ్రామాన్ని సందర్శించి ఉపాధిహామీ పనుల నిర్వహణ గ్రామ పంచాయతీలలో తీర్మానించిన పనుల గురించి పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. మొక్కలను సిద్ధం చేసేందుకు మట్టిని కవర్లలో ఏవిధంగా నింపాలో అవగాహన కల్పించారు. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఏఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో వివిధ పాఠశాలలో బుధవారం ఏఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు మధుగౌడ్, నరేష్, నితిన్, ప్రవీణ్, తరుణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



కందనూలు: ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ పాఠశాలల్లో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. డీపీఓ రామ్మోహన్ హాజరై మాట్లాడారు. విద్యార్థులను పాఠశాల స్థాయి నుండే పుస్తక పఠనం అలవర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కల్పనా, లైబ్రేరియన్‌లు భీమ్లా నాయక్, భాను, కవులు వనపట్ల సుబ్బయ్య, దినకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేటలో మంగళవారం రాత్రి హజ్రత్ అమీనోద్దీన్ ఓలియా దర్గా ఉర్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మత పెద్దలు, రాజకీయ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాస్ పరీక్షలకు సిద్ధం చేయాలి



లింగాల: న్యాస్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ పాఠశాలల హెచ్‌ఎంలకు సూచించారు. మండలంలోని సూరాపూర్, జీల్గుపల్లితండా, దత్తారం, కోమటికుంట పాఠశాలలను బుధవారం ఎంఈఓ తనిఖీ చేశారు. 3, 6, 9 తరగతులకు చెందిన విద్యార్థులకు న్యాస్ పరీక్షలు రాయాల్సి ఉంటుందని వివరించారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. కోమటికుంట, జీల్గుపల్లితండా కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, కాంప్లెక్స్ సీఆర్పీలు పాల్గొన్నారు.

గిరిజన సంఘాల నాయకుల అరెస్టు

కొల్లాపూర్: లగుచర్లలో ఫార్మా బాధితుల పరామర్శకు గిరిజన సంఘం పిలుపునివ్వడంతో బుధవారం ముందస్తుగా గిరిజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు తారాసింగ్ ఉన్నారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

సీఎం సహాయనిధి అందజేత

ఊర్కొండ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుర్వ పర్వతమ్మకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 44వేలు మంజూరయ్యాయి. బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ లు లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. గ్రామపెద్దలు బండేలా సుజీవన్ రెడ్డి, కోట్ల పర్వతాలు, హరీష్, హరికిషన్, అనిల్, ఆంజనేయులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

పక్కాగా వివరాలు నమోదు



తాడూరులో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ బ్రహ్మచారి



సాతాపూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ బన్సీలాల్

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా వివరాలు నమోదు చేస్తున్నామని కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపర్‌వైజర్లకు సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 12 రోజుల్లో 60 శాతం సర్వేను పూర్తి చేశారు. మూడు రోజుల్లో మిగిలిన 40 శాతాన్ని పూర్తి చేసేందుకు ఎన్యుమరేటర్లతో పని చేయించే బాధ్యత సూపర్‌వైజర్లపై ఉందన్నారు. అనంతరం సాతాపూర్, పెద్దకొత్తపల్లి, కల్వకోల్ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జేకే మోహన్, ఎంపీడీఓ నాగేందర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని 24 గ్రామాల పరిధిలో సర్వే 80 శాతం సర్వే పూర్తి అయినట్లు ఎంపీడీఓ వెంకటరాములు పేర్కొన్నారు.

లింగాల: మండలంలోని కోమటికుంట, అంబట్‌పల్లి గ్రామాల్లో సర్వేను ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ చంద్రశేఖర్ పరిశీలించారు.

వెల్దండ: కుటుంబ సమగ్ర సర్వేను వేగవంతం చేయాలని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొట్రలో సర్వేను తహసీల్దార్ పరిశీలించారు. అనంతరం సర్వేపై సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌జీ, శోభన్‌బాబు, కార్యదర్శి భాస్కర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఊర్కొండ: మండలంలోని రాచలపల్లి, మాదారం, గుడిగానిపల్లి గ్రామాల్లో సర్వేను ఎంపీఓ లక్ష్మణ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. మండల కేంద్రంతోపాటు గుంతకోడూరు, మేడిపూర్, ఆకునెల్లికుదురు గ్రామాలను ఎంపీడీఓ బ్రహ్మచారి పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

శ్రీశైల మల్లికార్జునస్వామి పుస్తకావిష్కరణ



పుస్తక ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం తదితరులు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రాచీన కళలను, కవులను ఆదరించాలన్నారు. మల్లికార్జున స్వామి చరిత్రను అందరికి తెలిసేలా పుస్తకాన్ని రూపొందించిన బాలసాయిలును అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, రాధకృష్ణ, రఘురాములుగౌడ్, శీనయ్యగౌడ్, వెంకటయ్య, రామ్‌సింగ్, మురళీ, కృష్ణయ్య, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఉద్యమిద్దాం



తెలకపల్లి: ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాలు జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 27న జిల్లా కేంద్రాలలో, మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపస్ లక్ష్మన్, నాయకులు విజయ్‌గౌడ్, మహేష్, హుస్సేన్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం అవసరం

లింగాల: ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం ఎంతో అవసరమని ఎస్‌బీఐ మేనేజర్ మోహన్ అన్నారు. మండలంలోని జీల్గుపల్లిలో బుధవారం నిర్వహించిన జన సురక్ష శాచురేషన్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంక్ ద్వారా అమలు చేస్తున్న వివిధ రకాల బీమా సౌకర్యాలపై అవగాహన కల్పించారు. 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ప్రధాన మంత్రి జీవన జ్యోతి, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ఎండీ.మన్సూర్, రూపేష్, ప్రజలు పాల్గొన్నారు.

దళిత రైతుల భూములను కాపాడాలి



తాడూరు: కల్వకుర్తి, నంద్యాల జాతీయ రహదారి 167 కే తాడూరు బైపాస్ నిర్మాణానికి దళిత భూములు తీసుకోవద్దని బుధవారం ఎస్ఐ గురుస్వామికి రైతులు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన దళిత పేద కుటుంబాలకు సంబంధించిన భూములే అధికంగా పోతున్నాయని సంపన్నుల భూములను కాపాడేందుకు బైపాస్ రోడ్డు దారి మళ్లించి సర్వే నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉన్న ఎకరా, రెండు ఎకరాల భూమి బైపాస్ రోడ్డు నిర్మాణానికి తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని వాపోయారు. భూమికి భూమి ఇవ్వాలని లేనియెడల తాడూరు గ్రామం నుంచే రోడ్డును వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. రైతులు చింతసత్తి, గణేష్, హనుమంతు, కాశన్న, శేఖర్, సత్యనారాయణలు పేర్కొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి



మినుము పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు జగ్గునాయక్

కొల్లాపూర్ రూరల్: పంటల సస్యరక్షణతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు జగ్గునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లూరులో మినుము పంటను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పంటలను రక్షించుకోవడానికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట ప్రస్తుతం 40–60 రోజుల దశలో పూత, కాయ దశలో ఉందన్నారు. పంటకు ప్రస్తుతం తెల్ల దోమ ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు అసిటామిప్రిడ్ 100 మిల్లీ గ్రాములు ఎకరానికి కలిపి పిచుకారీ చేయాలని సూచించారు. మరక మచ్చల పురుగు, ఆకు గూడు కట్టుకొని తింటోందని దీని నివారణకు వేప నూనె 100 మిల్లీ గ్రాములు, లేదా నోవలురాన్ 200 మిల్లీ గ్రాములు, లేదా అసిఫట్ 400 మిల్లీ గ్రాములు, లేదా ఏమమెక్టిన్ బెంజేట్ 100 మిల్లీ గ్రాములు ఎకరాలనికి పిచుకారీ చేయాలని తెలిపారు. బూడిద తెగులు నివారణకు మైక్లోబుటనిల్ 250 గ్రాములు ఎకరాలనికి పిచుకారీ చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఏఓ చిన్న ఉస్సేన్ యాదవ్, విస్తరణ అధికారులు మౌనిక, రైతులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కుడికిల్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రఘుపతిరావు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల, మాచినేనిపల్లి, గ్రామ ఐక్య మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సింగిల్‌విండో డైరెక్టర్ రఘుపతి రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులను కోరారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న నిరంజన్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోంద్ర బిచ్చయ్య, మహిళ సంఘల సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని తుమ్మలసూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సింగిల్‌విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు బంగారయ్య, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత




కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న లక్ష్మణ్‌రావు

కొల్లాపూర్: బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ విద్యాలయంలో గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా లక్ష్మణ్‌రావు హాజరై మాట్లాడారు. బాలల హక్కుల గూర్చి వివరించారు. బాలలకు సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్లు 112, 1098, 1930 కు ఫోన్‌చేసి తెలపాలన్నారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు జంగిటి విష్ణు, సఖి అడ్మిన్ సునీత, హెచ్‌ఎంలు నారాయణమ్మ, వనజ, ఎస్‌వీకే సిబ్బంది ఉన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులతో ఎంఈఓ సత్యనారాయణశెట్టి ప్రతిజ్ఞ చేయించారు.

కోడేరు: మండల కేంద్రంలోని ప్రగతి విద్యానిలయం, బ్లూమింగ్ బర్డ్స్, అక్షరాభ్యాస పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. హెచ్‌ఎం రాజీవ్, మాయ, రఫీ, కరుణాకర్, సురేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: కొండనాగుల, బల్మూర్, గోదల్, తుమ్మెన్‌పేట, అనంతవరం పాఠశాలల్లో బాలల దినోత్సవం ముగింపు సందర్భంగా క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, పరుగుపందెం పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఇన్‌చార్జ్ ఎంఈఓ విష్ణుమూర్తి బహుమతులు అందజేశారు. క్లాస్‌మెట్ క్లబ్ జిల్లా కార్యదర్శి పరమేశ్వర్ ప్రసాద్, జీహెచ్‌ఎం శ్రీనివాస్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, అరుణ, కవిత, రామోజీ, రమేష్ పాల్గొన్నారు.



బల్మూరు మండలం కొండనాగులలో..

భూసార పరీక్షలతో పంటలకు మేలు



వెల్దండ: భూసార పరీక్షలతో పంటలకు మేలు చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి పేర్కొన్నారు. బుధవారం గుండాల సమీపంలో ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో మట్టి నమూనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మట్టిలో ఉండవలసిన లవణాల శాతం, సూక్ష్మపోషకాలను గుర్తించడానికి మట్టి నమూనా ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూమిలో మట్టిపరీక్షలు చేసి వాటికి అనుగుణంగా ఆయా పంటలను సాగుచేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు చేసే మట్టి నమూనా విధానాలను విద్యార్థులకు వివరించారు. పొలంలో తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. అనంతరం పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరుబయట మట్టిన మోనా సేకరించి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్దీప్‌కుమార్, ఈఏఓ సురేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

పెద్దకొత్తపల్లి: మండలంలోని చంద్రకల్‌లో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఆడపడుచులతో పండుగ సందడి నెలకొంది. స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. పలువురు దంపతులు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పురోహితుడు సురేష్‌శర్మ, వెంకటేశ్వరశర్మ పద్మావతి, శివాజీ లక్ష్మి, శివయ్య పావని, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, మశన్న, బాల్‌నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుమూర్తి, బాలపీర్, శ్రీనివాసులు, వెంకటయ్య, స్వామి, రమేష్‌రెడ్డి, బ్రహ్మయ్య, బాలస్వామి, రవి, శేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి



వెల్దండ: విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా విద్యా ప్రమాణాలను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాచూర్, తిమ్మినోనిపల్లి, రాచూర్‌తండా, రాచూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుశాతం పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పీర్ల మసీదు అభివృద్ధికి ప్రతిపాదనలు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో ఉన్న పీర్ల మసీదును అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపించినట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈఈ చంద్రకళ అన్నారు. బుధవారం స్థానిక పీర్ల మసీదును డీఈఈ సందర్శించి కొలతలు వేయించారు. మసీదు అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 6 లక్షలు మంజూరైనట్లు ఆమె పేర్కొన్నారు.

కంప్యూటర్ వితరణ



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ కళాశాలకు రత్నగిరి ఫౌండేషన్ ట్రస్ట్ మేనేజర్ జూపల్లి అరుణ్ కంప్యూటర్‌ను వితరణ చేశారు. ప్రిన్సిపాల్ దశరథం, ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ పాల్గొన్నారు.

క్రీడలను విజయవంతం చేయాలి

మన్ననూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 21వ తేదీ నుంచి నిర్వహించే దివ్యాంగుల క్రీడా పోటీలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:00 గంటలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ పోటీలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. జూనియర్స్, సీనియర్స్ రెండు విభాగాల్లో పరుగు పందెం, షాట్‌పుట్, క్యారమ్స్, చదరంగం తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు వివరించారు.

జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



లింగాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి భానుప్రసాద్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్స్‌పాల్ బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. హన్మకొండలో 68వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–17 విభాగంలో బుధవారం నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. ప్రిన్సిపాల్, పీడీతో పాటు పీఈటీ నారాయణ, అధ్యాపక బృందం విద్యార్థినిని అభినందించారు.

ఫిట్‌నెస్‌లేని బస్సులను సీజ్ చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఫిట్‌నెస్‌లేని స్కూళ్ల బస్సులను సీజ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బిజీనేపల్లి మండలం వట్టెం గ్రామ సమీపంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సు పొలాల్లోకి దూసుకువెళ్లిందని వివరించారు. తక్షణమే ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు నితిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా అనిల్‌కుమార్

అమ్రాబాద్: రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన ఎనుపోతుల అనిల్‌కుమార్ నియామకం అయ్యారు. హైదరాబాద్ నాగోల్‌లోని జాతీయ హ్యూమన్ రైట్స్‌కౌన్సిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు మొగిలిచంద్రు నియామక పత్రాన్ని అందజేశారు. అనిల్‌కుమార్‌కు పదవిరావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడలను విజయవంతం చేయాలి

మన్ననూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 21వ తేదీ నుంచి నిర్వహించే దివ్యాంగుల క్రీడా పోటీలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:00 గంటలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ పోటీలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. జూనియర్స్, సీనియర్స్ రెండు విభాగాల్లో పరుగు పందెం, షాట్‌పుట్, క్యారమ్స్, చదరంగం తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు వివరించారు.

గవర్నర్‌ను కలిసిన గీత కార్మిక సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్



గవర్నర్‌ను సన్మానిస్తున్న తిర్మందాస్ రేవతిగౌడ్

కోడేరు: హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ విష్ణుదేవ్‌వర్మను మండలంలోని నర్సాయిపల్లికి చెందిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ తిర్మందాస్ రేవతిగౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గీత కార్మికుల సమస్యలను చర్చించారు. కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్

తిమ్మాజిపేట: ఈ నెల 23, 24 తేదీలలో ఓటరు నమోదు కార్యక్రమంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జనవరి 1.2025 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. 38 మంది బీఎల్‌ఓలు ఉండగా సగం మంది మాత్రమే హాజరయ్యారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆర్ఐ రవిచంద్ర పలు గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.


వరి కొయ్యలను కాల్చొద్దు

కోడేరు: వరి పంటలను కోసిన తర్వాత పొలాల్లో వరి కొయ్యలను కాల్చొద్దని మండల వ్యవసాయాధికారి నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని వరి పంట పొలాలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరికొయ్యలను అలాగే ఉంచడం వల్ల సేంద్రియ ఎరువులు తయారు కావడంతో పాటు నేల సారవంతం అవుతుందన్నారు. ఏఈఓ మధు ఉన్నారు.

లింగాల: వరి కోతలు అయిన తర్వాత పొలాల్లో ఉన్న వరి కొయ్యలను కాల్చరాదని ఏఈఓ భరత్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని రాయవరంలో బుధవారం ఏఈఓ పర్యటించి వరి కొయ్యలను ఏ రకంగా భూమిలో కలపాలో తెలిపారు. రైతులు హతిరాం, లావుడ్యా జైపాల్, మోతి తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: పంటపొలాల్లో వరి కొయ్యలు కాల్చొద్దని ఏఓ తనూజరాజ్ కోరారు. మండలంలోని సిర్సనగండ్ల, గోకారం, జూపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరికోయలు కాల్చడం వలన కలిగే నష్టాలు వివరించారు.ఏఈఓ అనూష, వంశీ, మహేశ్వరి, సుష్మ, సంతోషి, ఆయా గ్రామాల్లో రైతులు ఉన్నారు.

మన్ననూర్: రైతులు పండించి కోతల అనంతరం పొలంలో మిగిలిన వరి కొయ్యల అవశేషాలపై రైతులకు ఏఈఓ సీతారాం బుధవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శంకర్, వస్య నాయక్ పాల్గొన్నారు.



మన్ననూరులో వరికొయ్యలపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ